వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

# నలంద”లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్, ఆగస్టు 15:**

పట్టణంలోని మామిడిపల్లిలో గల నలంద పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్, ప్రిన్సిపాల్ సాగర్ ని విద్యార్థులు మార్చ్ ఫస్ట్ చేస్తూ సగర్వంగా వేదిక పైకి ఆహ్వానించారు. తర్వాత జ్యోతి ప్రజ్వలన చేసి పథకావిష్కరణ చేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. విద్యార్థులు వివిధ వేషాధారణలతో ఆకర్షణీయంగా కనిపించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. కబడ్డీ, కోకో, వాలీబాల్ మరియు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులు దేశభక్తి గీతాలపై నృత్యం చేసి అక్కడి వారిని ఆకట్టుకున్నారు.

**పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ,**

జాతీయ సమరయోధులు, జెండా ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. తరువాత ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులకు జాతీయ ఉద్యమ నాయకుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.














## సత్యశోధక్” లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు.


















**వేగుచుక్క న్యూస్, సిరికొండ, ఆగస్టు 15:**

సత్యశోధక్ పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మొదటగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య జాతీయ పతాకవిష్కరణ చేశారు. అనంతరం నర్సయ్య మాట్లాడుతూ, స్వరాజ్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ ఆధునిక భారతదేశ నిర్మాణానికి పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను తెలుపుతూ ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, ఉపన్యాసాలు, నాటికలు అలరించాయి. విద్యార్థులకు నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు కష్టాలపై గురుకుల బాలికల ప్రదర్శన.





### - మొదటి బహుమతి సొంతం.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఆగస్టు 15:**

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ కలెక్టర్ పరేడ్ గ్రౌండ్లో శుక్రవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో కంజరలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు అద్భుతమైనటువంటి ప్రదర్శన ఇచ్చారు. ఈ ప్రదర్శనకు గాను వారికి ప్రథమ బహుమతి లభించింది. ఈ నృత్యంలో దాదాపు 150 మంది విద్యార్థులు జానపద నృత్య రీతిలో రైతు పడే కష్టాలు, రైతన్న యొక్క బాధలను వివరిస్తూ చేసిన ప్రదర్శన అధికారులను మరియు వీక్షకులను ఆకట్టుకట్టుకుంది. మ్యూజిక్ మేడం సుజాత ఆధ్వర్యంలో విద్యార్థులందరూ ఈ ప్రదర్శన యొక్క సాధన చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి. విజయ లలిత మాట్లాడుతూ, తమ విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీసి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్నటువంటి తమ ఉపాధ్యాయులను అభినందిస్తూ, చక్కని నృత్య ప్రదర్శన చేసినటువంటి విద్యార్థులను ప్రోత్సహిస్తూ హర్షం వ్యక్తం చేసారు. ఇంతటి అద్భుతమైనటువంటి నృత్య ప్రదర్శన గావించినటువంటి విద్యార్థులను అభినందిస్తూ ఎస్పిపి రూపాని, జెవిపి సునీత పాఠశాల ఉపాధ్యాయ బృందం అందరూ తమ ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగింది.

## వివిధ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

జిల్లా కేంద్రంలో స్వతంత్ర దినోత్సవ సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల నాయకులు ఆయా కూడళ్లలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అలాగే టీఎన్జీవో కార్యాలయం వద్ద యూనియన్ జిల్లా నాయకులు స్వతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా జరిపారు.














“త్రివర్ణ” మోడల్ డ్రెస్ తో ముద్దుల చిన్నారి.